TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదిలాబాద్ ఎక్స్‌ప్రెస్

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 142 | గురువారం 01 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత,

సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో చికిత-సాహిల్ జోడీకి గోల్డ్ వరించింది. దీంతో ఒకేరోజు రెండు స్వర్ణాలు సాధించిన చికిత.. 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో సర్ణం సాధించిన పెద్దపల్లికి చెందిన చికిత ప్రతిభపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. చికిత విజయం తెలంగాణ క్రీడా చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.



'పీఎమ్ ధార' పథకానికి ఆమోదం

దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాని ఊతం..
రూ.1,86,405 కోట్ల నిధులు

2 లో..

దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఇవాళ ఢిల్లీలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ 'పీఎమ్ ధార'పథకానికి ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ.1,86,405 కోట్ల నిధులు కేటాయించారు. వ్యవసాయం, పట్టణ రవాణా రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర మంత్రి మండలి రూ.2,79,157 కోట్ల (సుమారు రూ.2.79 లక్షల కోట్లు) విలువైన మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.



ప్రధాని మోదీ, జ్ఞానేష్

కుమార్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు!

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో పూర్తి చట్టపరమైన మినహాయింపు పొందుతున్న ఏకైక వ్యక్తి సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాత్రమేనని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

2



ఓటర్లకు ఊరట.. ఫారం-6పై

ఈసీ కీలక నిర్ణయం

కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓటర్లకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో ఫారం-6 ఆన్‌లైన్ దరఖాస్తుల నుంచి డిక్లరేషన్'ను ఉపసంహరించుకుంది. తమ సాధారణ ఫారం-6ను సమర్పించాలని ఈసీ పేర్కొంది.

అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ'

మార్చ్.. సీఈసీపై ఇండియా కూటమి నిరసనలు..



2

ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘంతో కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు వారం రోజుల పాటు 'సేవ్ డెమోక్రసీ' మార్చ్ నిర్వహించనున్నట్లు కూటమి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది.



ఫ్లై91 విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసర ల్యాండింగ్

వార్త 2లో

'గ్రామసభల నిర్ణయాలకు

ప్రాధాన్యం'..

వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష

వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. ఎదీ--+ =ూవీ + అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

2



'సిరిసిల్లలో చేసిన అభివృద్ధిలో

పదిశాతం చేయగలరా'..



2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు.



2

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే.. భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో చికిత-సాహిల్ జోడీకి గోల్డ్ వరించింది. దీంతో ఒకేరోజు రెండు స్వర్ణాలు సాధించిన చికిత.. 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో సర్ణం సాధించిన పెద్దపల్లికి చెందిన చికిత ప్రతిభపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. చికిత విజయం తెలంగాణ క్రీడా చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. చికిత పట్టుదల క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఆసియా క్రీడలు 2026లో కాంపౌండ్ ఆర్చరీలో మిక్స్‌డ్ టీమ్ విభాగంలో చికిత, సాహిద్ జోడి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. ఈరోజు(బుధవారం) జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన పార్క్ జంగ్యూన్, చోయ్ యోంగ్‌హీ జోడీని షూట్‌ఆఫ్‌లో ఓడించి చికిత, సాహిల్ జోడి స్వర్ణం సాధించింది. ఫైనల్‌లో 157-157తో సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు షూట్‌ఆఫ్ నిర్వహించారు. ఈ సమయంలో చికిత, సాహిల్ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా బుల్స్‌ఐని కొట్టడంతో భారత్ ఖాతాలోకి మరో పసిడి వచ్చి చేరింది.

అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్.. సీఈసీపై ఇండియా కూటమి నిరసనలు..

ఇంటర్నెట్ డెస్క్:

ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘంతో కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు వారం రోజుల పాటు 'సేవ్ డెమోక్రసీ' మార్చ్ నిర్వహించనున్నట్లు కూటమి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అక్టోబర్ 6న కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాదయాత్ర చేపట్టబోతున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి తమ నిరసన గురించి వివరిస్తామని చెప్పారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లను వినియోగించాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ఇండియా బ్లాక్ నాయకులు వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్ష పడేలా చూడాలని ఇండియా కూటమి నాయకులందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు. 'వారు ఎంత పెద్ద వారైనా, ఎంత ఉన్నతాధికారులైనా.. వారి కంటే భారత ప్రజాస్వామ్యం గొప్పది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ, జ్ఞానేష్ కుమార్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు!

ఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో పూర్తి చట్టపరమైన మినహాయింపు పొందుతున్న ఏకైక వ్యక్తి సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాత్రమేనని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.మరోవైపు,కూటమి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. జజుజ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ూ×=) వల్ల దాదాపు 13.3 కోట్ల మంది ఓటర్లు ఓటుహక్కు కోల్పోయారని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతమని ఖర్గే ఆరోపించారు. ఈ ప్రక్రియను రద్దు చేసి పాత ఓటర్ల జాబితానే కొనసాగించాలని కోరారు. కూటమి సమావేశానికి కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ, ఎన్సీపీ, శివసేన (యుబీటీ), ఆర్‌జేడీ, సీపీఐ, సీపీఎం, జెఎంఎం తదితర 19 ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఓటర్లకు ఊరట.. ఫారం-6పై ఈసీ కీలక నిర్ణయం

ఇంటర్నెట్ డెస్క్:

కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓటర్లకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో ఫారం-6 ఆన్‌లైన్ దరఖాస్తుల నుంచి ూ×= డిక్లరేషన్'ను ఉపసంహరించుకుంది. ఇప్పటికే సర్ ప్రక్రియ పూర్తైన రాష్ట్రాల్లో ఓటర్లుగా తమ పేరును కొత్తగా నమోదు చేసుకోదలిచిన వారు సాధారణ ఫారం-6ను సమర్పించాలని ఈసీ పేర్కొంది. మునునటి సర్ ప్రక్రియలోని తల్లిదండ్రులు, తాతల వివరాలను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో, తల్లిదండ్రుల పాత డేటాతో సంబంధం లేకుండా ఇకపై కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం యువతకు లభించింది. ప్రక్రియ కొనసాగుతున్న ప్రాంతాల్లో మాత్రం కొత్తగా పేర్ల నమోదు కోసం యువ ఓటర్లు తమ తల్లిదండ్రులకు సంబంధించి మునుపటి సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే, అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే యువ ఓటర్లు ఈ వివరాలను ఇవ్వాల్సి ఉంటుందని ఈసీ స్పష్టత ఇచ్చింది. సర్ ప్రక్రియలో ఓటుకు దూరమైన వారు కూడా ఇదే అదనపు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఫారం-6 లో ఎలాంటి మార్పులు చేయలేదని వివరించింది.

అసలేమిటీ వివాదం

ఫారం-6లో మార్పుల విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఫారం-6 ద్వారా కొత్తగా ఓటర్లుగా నమోదు కాదలిచిన వారు మునుపటి సర్ ప్రక్రియలోని తమ తల్లిదండ్రుల వివరాలను కూడా జత చేయాలని ఈసీ కోరడంపై ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషి అభ్యంతరాలు చెప్పినట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960కి మార్పులు చేయకుండా ఫారం-6లోమార్పులు సాధ్యం కాదని ఈసీలు పేర్కొన్నట్టు సమాచారం.అయితే, ఫారం-6లో కొత్తగా ఎలాంటి మార్పులు చేయలేదని ఈసీ ఆ తరువాత ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పినట్టు పేర్కొంది. ఏకాభిప్రాయంతోనే ఈ నిబంధన రూపొందించినట్టు తెలిపింది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్ కూడా అవసరం లేదని తాజాగా తెలిపింది.

"ప్రీఎమ్ ధార"పథకానికి ఆమోదం

దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాని ఊతం.. రూ.1,86,405 కోట్ల నిధులు



ఢిల్లీ,

దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఇవాళ ఢిల్లీలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ 'పీఎమ్ ధార'పథకానికి ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ.1,86,405 కోట్ల నిధులు కేటాయించారు. వ్యవసాయం, పట్టణ రవాణా రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర మంత్రి మండలి రూ.2,79,157 కోట్ల (సుమారు రూ.2.79 లక్షల కోట్లు) విలువైన మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.

రబీ పంటలకు సవరించిన మద్దతు ధరలు

రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కి గానూ ఆరు ప్రధాన రబీ పంటలకు కనీస మద్దతు ధరలను (మీూ) పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా రైతులకు దాదాపు రూ. 90,962 కోట్ల లబ్ధి చేకూరనుంది.

పంటల వారీగా కొత్త మీూ ధరలు (క్వింటాలుకు)

గోధుమలు రూ.2,610 (గతంలో రూ.2,585 --- రూ.25 పెంపు)

బార్లీ రూ.2,286 (రూ.136 పెంపు)

శనగలు రూ.5,958 (రూ.83 పెంపు)

మసూర్ పప్పు రూ.7,390 (రూ.390 పెంపు)

ఆవాలు/రైప్ సీడ్ రూ.6,613 (రూ.413 పెంపు)

కుసుమలు రూ.7,215 (అత్యధికంగా రూ.675 పెంపు)

తృణధాన్యాల కంటే నూనెగింజలు, పప్పుధాన్యాలకు ఎక్కువ మద్దతు ధరలు ప్రకటించి రైతులకు పంట మార్పిడి వైపు ప్రోత్సాహం అందించడం ఈ నిర్ణయం యొక్క ముఖ్య ఉద్దేశం.

'పీఎమ్ ధార'-- రూ.1,86,405 కోట్లు

దేశంలో పునరుత్పాదక ఇంధన వ్యాప్తిని వేగవంతం చేసేందుకుపథకానికి కేబినెట్ రూ.1,86,405 కోట్లు కేటాయించింది.గ్రీన్ ఎనర్జీ కారిడార్ ద్వారా 135 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని గ్రిడ్‌కు అనుసంధానించడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా 50 +ఔష్ట సామర్థ్యంగల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజుూూ) ఏర్పాటు చేయడం ఈ పథకం లక్ష్యం.

ఢిల్లీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ -- రూ.1,790 కోట్లు

దేశ రాజధాని ఢిల్లీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ుమీూ) కోసం రూ. 1,790 కోట్లు కేటాయించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), స్మార్ట్ సిగ్నల్స్ ద్వారా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో రవాణా రద్దీని తగ్గించి రోడ్డు భద్రతను పెంచనున్నారు.

'గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం'..

వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్,

వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. ఎదీ--+ =ూవీ + అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట అని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి, ఎదీ--+ =ూవీ + అమలును మరింత పటిష్ఠం చేయాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మందికిపైగా సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫ్లై91 విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్,

ఫ్లై91 ఎయిర్‌లైన్స్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో వెంటనే ఈ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. శంషాబాద్ నుంచి విజయవాడకు ఫ్లై91 ఎయిర్‌లైన్స్ వెళ్లింది. టేకాఫ్ అయిన కాసేపటికే ఈ లోపాన్ని పైలట్ గుర్తించారు. వెంటనే ఏటీసీకి సమాచారాన్ని పైలట్ అందజేశారు. ఈ క్రమంలో విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

'సిరిసిల్లలో చేసిన అభివృద్ధిలో పదిశాతం చేయగలరా'..

సీఎం రేవంత్‌కు పాడి కౌశిక్ సవాల్

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కట్టిన వాటికి రేవంత్ రిబ్బన్ కట్ చేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ కేసీఆర్ ఆనవాళ్లు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని.. ఆయన కట్టినవే ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ తల్లిని నిలబెట్టారని ఎమ్మెల్యే అన్నారు. రెండు సంవత్సరాల్లో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తల్లిని ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతామన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభకు జనం రావడం లేదని అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి చూడాలన్నారు. సిరిసిల్ల అభివృద్ధిలో పదిశాతం కొడంగల్‌లో చేసి చూపెట్టాలని సవాల్ విసిరారు. రేవంత్ సొంత గ్రామంలో కరెంట్ ఇవ్వడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే.. భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్

ఢిల్లీ,

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు కూడా ప్రధాని మోదీని ఎంతగానో ప్రశంసిస్తున్నారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.


కొలిక్కి వచ్చిన వివేకా కేసు

హైదరాబాద్,

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో రోజుకో కొత్త మలుపు చోటుచేసుకుంటోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న కీలక నిందితుడు సునీల్ యాదవ్ సంచలన కామెంట్లతో విచారణాధికారులతో పాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు, వెనుక ఉన్న కుట్ర కోణాలను తాను ఈడీ అధికారులతో పాటు బయటి ప్రపంచానికి కూడా వెల్లడిస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, లాభపడిన వ్యక్తుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ కేసు తీవ్రతను మరో స్థాయికి తీసుకెళ్లాయి.వివేకా హత్య ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభపడింది మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతి, అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాత్రమేనని సునీల్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. అసలు సూత్రధారులను పక్కనపెట్టి తమ వంటి వారిని వేధించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, విచారణ పారదర్శకంగా జరగాలంటే జగన్ , భారతిలను కూడా సీబీఐ, ఈడీ అధికారులు తక్షణమే విచారించాలని ఆయన బహిరంగంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం కంటే, కుట్రలో చురుగ్గా పాల్గొన్న సునీల్ యాదవ్ ఇలా తెగించి మాట్లాడటం కేసు గమనాన్ని మార్చేలా ఉంది.సునీల్ యాదవ్ చేసిన ఈ ఆరోపణలు దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా పలు అనుమానాలను, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. హత్య జరిగిన సమయం నుంచి నేటి వరకు లభ్యమైన ఆధారాలు, సాక్ష్యాలు ఒక వైపు వేళ్లు చూపిస్తున్నప్పటికీ.. దర్యాప్తు సంస్థలకు ఈ ప్రాథమిక అనుమానాలు ఎందుకు రావడం లేదనే చర్చ నడుస్తోంది. కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కీలక వ్యక్తుల సమీపానికి కూడా సీబీఐ అధికారులు వెళ్లేందుకు ఎందుకు సంకోచిస్తున్నారనే ప్రశ్నలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.దస్తగిరి, సునీల్ యాదవ్ కేవలం హత్యలో భాగం అయిన వారు. డబ్బుల కోసం ఆ పని చేసిన వారు. కానీ అసలు సూత్రధారులు , హత్యకు కారణమైన పెద్ద తలకాయలను విచారించకుండా, కేవలం క్షేత్రస్థాయిలో ఉన్న వారిపైనే దృష్టి సారిస్తే ఈ కేసు చిక్కుముడి ఎలా వీడుతుందనేది యక్షప్రశ్నగా మారింది. గత కొన్నేళ్లుగా సాగుతున్న ఈ హైప్రొఫైల్ హత్య కేసులో దస్తగిరి తరహాలోనే మరొక కీలక నిందితుడు బయటపడి నేరుగా మాజీ సీఎం కుటుంబాన్నే నిలదీయడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. సునీల్ యాదవ్ లేవనెత్తిన ఈ డిమాండ్లపై సీబీఐ, ఈడీ అధికారులు ఏ రకంగా స్పందిస్తారో, విచారణ ప్రక్రియను ఏ మలుపు తిప్పుతారో వేచి చూడాల్సి ఉంది.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





బొమ్మలరామారం మండలంలో 1,609 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

భువనగిరి, అన్వేషనేత్రం సెప్టెంబర్ 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.బొమ్మలరామారం మండల పరిధిలో అర్హత పొందిన 1,609 కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీర్ల అయిలయ్య వివరించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, అలాగే ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.అదేవిధంగా పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నగరవనంలో ఆహ్లాదకరంగా ప్రాతఃకాల నడక

కర్నూలు, సెప్టెంబర్ 26:

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గార్గేయపురం సమీపంలోని నగరవనంలో శనివారం ఆహ్లాదకరమైన వాతావరణంలో "ప్రకృతి ఒడిలో ప్రాతఃకాల నడక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, పక్షుల కిలకిలారావాల మధ్య సుమారు 3 కిలోమీటర్ల మేర నిర్వహించిన ఈ నడక కార్యక్రమంలో జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రవీంద్ర విద్యాసంస్థల అధినేత శ్రీ పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో నడకను నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించవచ్చని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు నడక అత్యంత సులభమైన వ్యాయామమని, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ నడకను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా నడవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు మాట్లాడుతూ, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు నగరవనం వంటి ప్రకృతి ప్రదేశాలను పర్యాటక అభివృద్ధిలో భాగంగా వినియోగించుకోవడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రకృతి, ఆరోగ్యం, పర్యాటకాన్ని అనుసంధానిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతిని కల్పించడంతో పాటు కర్నూలు జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు, విద్యార్థులు నగరవనంలోని పిల్లి కొండ, వ్యూ టవర్, యోగా కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించారు. నగరవనాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి సౌందర్యాన్ని పరిరక్షిస్తూ అందంగా తీర్చిదిద్దిన తీరును అధికారులు అభినందించారు. తదుపరి జిల్లా అధికారులతో పాటు విద్యార్థులు పార్కులో బోటింగ్‌లో పాల్గొన్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ములుగు జిల్లాలో అధ్వాన్నంగా రహదారులు..

ములుగు

మంగపేట మండలం కమలాపురం?ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఉన్న గుంతల్లో ఎలక్ట్రిక్ బస్సు దిగబడింది. దీంతో రహదారిపై ఇసుక లారీలు భారీగా నిలిచిపోయాయి. వాహనదారుల ఇబ్బంది పడ్డారు. ఇసుక రవాణా వల్ల రహదారులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, వెంటనే రహదారులు మరమ్మతులు చేయాలని వాహనదారులు, స్థానికులు చేస్తున్నారు.

భూకబ్జాదారులు నుంచి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటాం :

బద్వేలు

వైఎస్ఆర్ కడప జిల్లా కాశీనాయన మండల పరిధిలోని నాయనపల్లె రెవెన్యూ పరిధిలో దళితులు, పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేల్ రెవెన్యూ అధికారి ఆర్డీఓ చంద్రమోహన్ స్పష్టమైన హామీ ఇచ్చారు. వివాదాస్పద భూములకు సంబంధించి కోర్టు పరిధిలో ఉన్న 8 ఎకరాల భూమిని మినహాయించి, మిగిలిన అన్ని ప్రభుత్వ భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకుంటుందని ఆయన ప్రకటించారు. శనివారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ యంబడి పోలయ్య కాశి నాయన మండల అధ్యక్షులు బాబు కేవీపీఎస్ నాయకులు బాల ఓబయ్య లు ఆర్డీఓ చంద్రమోహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రమోహన్ నీళ్ళు.. "నాయనపల్లె రెవెన్యూ భూముల్లో దళితుల హక్కులను కాలరాసేలా ఎవరు వ్యవహరించినా సహించేది లేదు. కోర్టు స్టే ఉన్న 8 ఎకరాలను పక్కన పెట్టి, మిగిలిన వివాదాస్పద ప్రభుత్వ భూములన్నింటినీ రెవెన్యూ శాఖ తన ఆధీనంలోకి తీసుకుంటుంది. నిబంధనలను అతిక్రమించి భూ ఆక్రమణలకు పాల్పడితే నేను స్వయంగా క్షేత్రస్థాయికి (ఫీల్డ్ మీదికి) వచ్చి కఠినమైన చర్యలు తీసుకుంటాను. ఆయా భూముల్లో ప్రభుత్వ బోర్డులను నాటతాం" అని స్పష్టం చేశారు.భూ కబ్జాదారులను అరెస్టు చేయాలి×: ప్రజా సంఘాల డిమాండ్అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి వెంకటేష్ బాలయ్య కాశినాయన మండలం అధ్యక్షులు వరికుంట్ల బాబు బాల ఓబయ్య నేతృత్వంలో నాయకులు ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాశీనాయన మండల పరిధిలోని నాయనపల్లె రెవెన్యూ పొలంలోని సర్వే నెంబర్లు 129, 130, 217లలో ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను 2018 సంవత్సరం నుండి వరికుంట, నాయనపల్లె గ్రామాలకు చెందిన పేదలు, దళితులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వివరించారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక రెవెన్యూ అధికారులను ప్రలోభాలకు గురిచేసి, రాజకీయ రంగు పూసి, అగ్రవర్ణాలకు చెందిన కొందరు వైసీపీ నాయకులు ఈ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. గత ఐదు రోజులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు తమ భూముల్లోకి వెళ్తుండగా, గ్రామీణ ధనిక పెత్తందారులు వారిపై భౌతిక దాడులకు తెగబడుతున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రెవెన్యూ, పోలీస్ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ, బాధితులైన దళితులపైనే అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు.పీడీ యాక్ట్ నమోదు చేయాలిపేద దళితులపై దాడులకు తెగబడిన వైసీపీ నాయకుడు సత్యనారాయణ రెడ్డి అలియాస్ (నల్ల సత్యం), అతని కుమారుడు గోవింద్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, వారిపై కఠినమైన పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల హామీ మేరకు తక్షణమే ఆ భూములను స్వాధీనం చేసుకుని దళితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో , వరికుంట, నాయనపల్లె గ్రామాలకు చెందిన దళిత, పేద బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏడాది గడిచినా కాటారం మార్కెట్ పూర్తి కాలేదు

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: పుట్ట మధూకర్



కాటారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాటారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మార్కెట్‌ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఏడాది క్రితం మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. కాటారం మండల ప్రజలు ప్రతిసారి మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపిస్తున్నప్పటికీ, వారి సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు.అభివృద్ధి పనుల్లో కమీషన్లకు ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై పుట్ట మధూకర్ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలను సంబంధిత వర్గాలు ఖండించాల్సి ఉంది. కాటారం మార్కెట్ నిర్మాణం ఆలస్యం కావడంతో కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయించే చిరు వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాళేశ్వరం ఆలయ అభివృద్ధి, చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు తదితర అంశాలపై కూడా ఆయన ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు, ఐటీ సంస్థలు తీసుకురావాలని కోరారు.ప్రజల సమస్యలపై తాము ప్రశ్నిస్తూనే ఉంటామని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి చిరు వ్యాపారులు, ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు.

వరి పంట రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.. ఏవో జే. అనూష



ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో వరి పంటలో వివిధ తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి జే. అనూష సూచించారు. బుధవారం మండలంలోని హరిపురం గ్రామంలో సాగు చేస్తున్న వరి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, సుడిదోమ వచ్చే అవకాశం ఉందన్నారు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకినప్పుడు ఆకులు పైభాగం నుంచి కింది భాగం వరకు అలల మాదిరిగా పసుపు రంగులోకి మారి ఎండిపోతాయని తెలిపారు. దీని నివారణకు ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.సుడిదోమ మొక్కల మొదల వద్ద చేరి రసం పీల్చడం వల్ల మొక్కలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. పొలంలో కాలి బాటలు ఏర్పాటు చేసి గాలి ప్రసరణకు అవకాశం కల్పించడం ద్వారా సుడిదోమ ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. అవసరమైనప్పుడు డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ ం ఎతిప్రోల్ 0.25 గ్రాములు లీటర్ నీటికి కలిపి, మందు పైరు మొదల వద్ద పడేలా పిచికారీ చేయాలని సూచించారు. రైతులు తమ పొలాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తెగుళ్లు, పురుగులు గుర్తించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఏవో అనూష సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ బి. శశిధర్, రైతులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

ఆత్మకూరు :

ఈరోజు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటరమణ గారు, డాక్టర్ అరుణ్ కుమార్ గారు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు కె .హేమలత గారు డివిజన్ పరిధిలోని వెలుగోడు, ఆత్మకూరు, కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రధాన పంటలైన మొక్కజొన్న ,వరి, సోయాచిక్కుడు మరియు మిరప పంటలను పరిశీలించడం జరిగింది. మిరప పంటను ఆశించిన తామర పురుగు నివారణకు పిప్రోనిల్ 80%చిఉ 0.2గ్రాము/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు .అలాగే రైతులు పొలం ఖాళీగా ఉంచకుండా స్వల్పకాలిక జొన్న, శనగ, కుసుమ , కొర్ర మొదలగు పంటలను అక్టోబర్ మొదటి వారంలో సాగు చేసుకోవాలని తెలిపారు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నందు అధిక అధిక దిగుబడి నిచ్చే శనగ ఔఏఉ -810,ఔఏఉ -776,ఔఏఉ -452,ఔఏఉ -857,ఔఏఉ-119,ఔఏఉ-1267 విత్తన రకాలు అందుబాటులో ఉన్నాయని కావున రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు అలాగే నీటి సౌకర్యం కలిగిన రైతులు సూక్ష్మ నీటిపారుదల డ్రిప్ పద్ధతి అవలంబించాలని తద్వారా నీటి వృధాను తగ్గించాలని, విత్తన శుద్ధిని తప్పక పాటించాలని తెలియజేశారు. ఎండిపోయిన మొక్కజొన్న పంటను వృధా కాకుండా పశుగ్రాసం కొరకు తీసి పెట్టుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ను వేగవంతం చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.



మంచిర్యాల జిల్లా: 30, 2026:ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని, తదుపరి 2 రోజులలో పురోగతిని స్పష్టంగా చూపించాలని అధికారులను ఆదేశించారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను అనుసరించి నియమ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, మీ-సేవా ధ్రువపత్రాలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. అంతకుముందు జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రైండ్లగూడ గ్రామంలోని సర్వే నంబర్లు 160, 161 కి సంబంధించిన "అల్లం వారి కుంట" అంశంపై ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై కలెక్టరేట్ సూపరింటెండెంట్-బి, జన్నారం నీటిపారుదల శాఖ ఎఈఈ లతో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదుదారుల వాదనలు విని, సమస్యకు సంబంధించిన అంశాలను పరిశీలించి, జన్నారం తహసిల్దార్, మండల గిర్దావర్‌కు తదుపరి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

వందేమాతరం పాడకుంటే శిక్షిస్తారా?



మనస్సాక్షి కారణంగా వందేమాతరం పాడడానికి అభ్యంతరం వ్యక్తం చేసిన వ్యక్తిని దోషిగా భావిస్తూ శిక్షించకూడదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పడం స్వాగతించదగిన విషయం. భారతదేశం భారతీయులందరికీ చెందిందని విశ్వసించే వారికి ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించింది. జాతీయ ప్రాధాన్యత కలిగిన విషయాల్లో కూడా తన విభజన రాజకీయ విధానాన్ని అమలు చేయాలనే బిజెపి ప్రయత్నానికి ఇది గట్టిదెబ్బ. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు 1986లో కేరళకు చెందిన బిజో ఇమ్మాన్యుయేల్ కేసులో ఇచ్చిన తీర్పును గుర్తు చేసింది. కేరళలో బిజో ఇమ్మాన్యుయేల్, బినుమోల్, బిందు ఇమ్మాన్యుయేల్ అనే ముగ్గురు విద్యార్థులు జాతీయ గీతాలాపన సమయంలో గౌరవంగా నిలబడేవారు తప్ప పాడేవారు కాదు. దీనిపై వారు పాఠశాలనుంచి బహిష్కరించ బడ్డారు. ఈ వ్యవహారం సుప్రీం కోర్టు దృష్టికి వెళ్లడంతో జాతీయ గీతం వారు పాడకపోయినా, గౌరవంతో నిలబడడం ముఖ్యమని తీర్పు వెల్లడించింది. ఈ మేరకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం ప్రతి పౌరుడు జాతీయ పతాకానికి, జాతీయ గీతానికి కట్టుబడి ఉండాలి తప్ప జాతీయ గేయాన్ని, లేదా జాతీయ గీతాన్ని పాడాలని ఎవరినీ బలవంతం చేయనక్కర లేదని స్పష్టం గా వివరించి ఉంది. ఆ తీర్పు ప్రకారం ఒక పౌరుడు జాతీయ గీతాన్ని గౌరవంగా వినయపూర్వకంగా పాడకుండా ఉండవచ్చు. అలా చేసినందుకు ప్రభుత్వం అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ న్యాయాధికారి చేసిన అభ్యర్థనను గౌరవిస్తూ , సుప్రీం కోర్టు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నోటీసు జారీ చేయకుండా, ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం తమ స్పందన తెలియజేయాలని కోరింది. కర్ణాటక సంగీత గాయకుడు, రచయిత టిఎం కృష్ణ దీనిపై కోర్టులో తన వాదనలు వినిపించారు. వందేమాతరం లోని మొత్తం ఆరు చరణాలను తప్పనిసరిగా పాడాలని ఆదేశించడం భారత దేశ లౌకిక (సెక్యులర్) స్వభావానికి విరుద్ధమని పేర్కొన్నారు. జాతీయ గీతానికి సంబంధించిన శిక్షా నిబంధనలను వర్తింప చేయడం , అంతేకాకుండా మొత్తం ఆరు చరణాలనూ పాడాలని ఆదేశించడంవల్ల భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, సమానత్వం, మత స్వేచ్ఛ, లౌకిక వాదం, వంటి రాజ్యాంగపరమైన ప్రాథమిక అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆయన వాదించారు. ఇవి ముఖ్యంగా ఆర్టికల్స్ 19, 25, 26 తో సంబంధం కలిగి ఉన్నాయి. ఆయన లేవనెత్తిన ప్రధాన అంశాన్ని పరిశీలించడానికి కోర్టు అంగీకరించింది. సేవ మతపరమైన కారణాలవల్ల వందేమాతరం పాడడానికి నిరాకరించే వ్యక్తి హక్కులను చట్టం రక్షిస్తుందా లేదా అనే విషయాన్ని కోర్టు పరిశీలించనున్నది. వందేమాతరం జాతీయోద్యమంలో దేశభక్తులకు చైతన్యం కలిగించడంలో ప్రముఖ పాత్ర వహించింది. బెంగాలీ భాషలో బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతాన్ని దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధులు ఆలపించేవారు. ఒక గొప్ప లక్ష్యం కోసం సాగిన పోరాటంలో ప్రజలను ఏకం చేయడానికి ఈ గీతం ఒక సాధనంగా వారికి ఉపయోగపడింది. దేశ రాజకీయ పరిస్థితులు మారినప్పుడు ఈ గీతానికి సంబంధించిన సందర్భం, దాని అర్థం కూడా మారాయి. దాని ఫలితంగా 1937లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. జాతీయోద్యమ నాయకులు ఈ గీతాన్ని మొదటి రెండు చరణాలకే పరిమితం చేసి ఆలపించాలని నిర్ణయించారు. గేయం లోని మొదటి రెండు చరణాలపై ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఎన్నికల సంఘంలో నియంత పోకడలు తరువాతి చరణాలు దుర్గా, లక్ష్మి, సరస్వతి, తదితర హిందూ దైవాల స్తుతితో కూడుకుని ఉన్నందున కులమతాలకు అతీతంగా సమష్టిగా సాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో చీలికలు తెచ్చే ప్రమాదం ఉందని ఆ చరణాలను ఉపసంహరించారు. రాజ్యాంగ సభలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారత దేశ జాతీయ గీతంగా వందేమాతరం ఉంటుందని, జాతీయ గీతమైన జనగణమన తో సమానమైన గౌరవాన్ని ఇవ్వాలని ప్రకటించినప్పుడు ఆనాడు సభలో హర్షధ్వానాలు మారుమోగాయి. ముప్పావు శతాబ్ద కాలం గడిచిన తర్వాత, మరిచిపోయిన ఆ పంక్తులను కాషాయనాథులు మళ్లీ గుర్తుతెచ్చుకుని, వాటిని జాతీయ గీతంలో భాగంగా చేశారు. అలాగే జాతీయ గీతం, జాతీయ జెండాకు ఉన్న రక్షణతో సమానమైన రక్షణ వందేమాతరానికి కూడా కల్పించేలా చట్టాన్ని ఆమోదింప చేశారు. దేశంలో ఎలాంటి జాతీయ అత్యవసర పరిస్థితి ఏర్పడలేదు. జాతీయ చిహ్నాలన్నింటికీ వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయలేదు. అయినప్పటికీ ఈ చర్య మతపరమైన ప్రాతిపదికన ప్రజలను విభజించే అవకాశం ఉందని, ద్వేషపూరిత భావాలను వ్యాప్తి చేయవచ్చని బిజెపికి తెలుసు. రాజ్యాంగం లోని పీఠిక నుంచి చివరి అధికరణం వరకు, పాతకాలం నుంచి వస్తున్న మూఢనమ్మకాలు, వివక్ష, మత, కుల పక్షపాతాల వంటి పాత పెడధోరణులను విడిచిపెట్టి, మానవత్వం లోని అత్యుత్తమ విలువల ఆధారంగా భారతీయులందరి కోసం నవసమాజాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని రాజ్యాంగం ప్రతిపాదిస్తుంది. ఆ ఆదర్శాలు కాలం గడిచినా, ఇప్పటికీ తమ ప్రాముఖ్యతను నిలుపుకున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు తీసుకున్న వైఖరి, ఆ విలువలను బలహీనపరిచే లేదా తిరిగి వెనక్కు తీసుకెళ్లే ప్రయత్నాలను రాజ్యాంగం అడ్డుకుంటుందనే బలమైన నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. అందువల్ల సుప్రీం కోర్టు తీర్పు ఆశాజనకంగా భరోసా ఇచ్చేదిగా పలువురి ప్రశంసలు అందుకుంది. వందేమాతరం గేయం లోని మొత్తం ఆరు చరణాలూ అన్ని అధికారిక వేదుకల్లో తప్పనిసరిగా ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం 2026 జనవరి 28న ఉత్వర్వు జారీ చేసిన సంగతి తెలిసిందే.

మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు


ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంకిల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నేపథ్యమిదే



అన్వేషనేత్రం, హైదరాబాద్:

తెలంగాణ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాత్రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఉమ్మడి నల్గొండలో చురుకైన నేతగా పేరొందారు. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్, యుఎస్ లో మాస్టర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐసీసీ సభ్యుడిగా ఉన్నారు.2012 నుంచి కాంగ్రెస్ తో అనుబంధం ఉంది. పీసీసీ సభ్యుడిగానూ చేశారు. ప్రస్తుతం సూర్యాపేట నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తున్నారు.ఆయన తండ్రి దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఉమ్మడి ఏపీ లో మంత్రిగా చేశారు.

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నాగార్జునసాగర్, అన్వేషనేత్రం:

గుర్రంపోడు మండలంలోని,సుల్తాన్పూర్ గ్రామంలో,గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి.శివ కుమారుడైన అనీష్ ప్రథమ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురస్కరించుకొని,గ్రామ ప్రజలు,అభిమానులు,వార్డ్ మెంబర్లు,ఉప సర్పంచ్,గ్రామ పెద్ద మనుషులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ బలోపేతం లక్ష్యంగా కరపత్ర ఆవిష్కరణ



భువనగిరి,అన్వేషనేత్రం సెప్టెంబర్ 30 :

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ అన్న పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు రాష్ట్ర కార్యదర్శి సంగీ స్వామి మాదిగ మాదిగ ఆధ్వర్యంలో భువనగిరి మండల అధ్యక్షులు ఇటికాల బాలరాజు మాదిగ అధ్యక్షతన భువనగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి, ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5 వ తేదీన అడ్డగూడ నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇటికల శ్రీను మాదిగ జిల్లా నాయకులు దత్తరపు నరేష్ మండల సీనియర్ నాయకులు ముడుగుల రామచందర్ ముడుగుల సీతారామన్ కొండమడుగు రాములు చింతల సురేష్ ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం

హైదరాబాద్,అన్వేషనేత్రం:

ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ శ్రీ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి.



ఆరోగ్యం పై అవగాహన సదస్సు

హైద్రాబాద్, అన్వేషనేత్రం:

తొర్రూర్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు (సఫాయిమిత్రలు) వారి కుటుంబాల సంక్షేమం,ఆరోగ్యం,సామాజిక భద్రతను పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించదం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ హాజరై, పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత మరియు సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలు వారికి పూర్తిస్థాయిలో అందేలా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సఫాయిమిత్రలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించదంతో పాటు, విధి నిర్వహణలో వారి భద్రత కోసం అవసరమైన రక్షణ సామగ్రిని అందించదం,వారి కుటుంబాలను సామాజిక భద్రతా పథకాలతో అనుసంధానం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.



తొర్రూర్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం సేవలందిస్తున్న సఫాయిమిత్రల సంక్షేమమే మన బాధ్యత అని, వారి ఆరోగ్యం,భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్,వైద్య సిబ్బంది,సఫాయిమిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన ఎరువులు,యూరియా అందుబాటులో ఉంచాలి.. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం,అన్వేషనేత్రం :

బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన పలు అంశాలపై పిఏసిఎస్ సభ్యులు, అధికారులు, రైతులతో ఆయన చర్చించారు.
ప్రధానంగా రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువుల లభ్యత, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, సాగునీరు, పంటల పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా అవసరమైన సమయంలో యూరియా తదితర ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.





ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ సీజన్‌కు అవసరమైన ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా పిఏసిఎస్ ల ద్వారా ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సంబంధిత అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. గోదావరి జలాలను వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడిందని, నీటి లభ్యత తగ్గడం వల్ల విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతోందని, దీంతో విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు.
ప్రస్తుతం తిరిగి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అందుబాటులోకి వచ్చే నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను నింపేందుకు కృషి చేస్తామని బీర్ల అయిలయ్య గారు తెలిపారు.“రైతులకు సాగునీరు, ఎరువులు, యూరియా వంటి అవసరమైన వనరులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రతి చెరువును నింపి రైతుల కాళ్లు కడుగుతా” అని ఆయన పేర్కొన్నారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీర్ల అయిలయ్య తెలిపారు.











ఎల్ ఎస్ బేకరీలో ఆకస్మికతనిఖీలు .. ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్







సూర్యాపేట జిల్లా ప్రకృతి సెప్టెంబర్: 30 (అన్వేషనేత్రం):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎల్ ఎస్ బేకరీలో నాణ్యత లేని ఆహారపదార్థాలు అమ్ముతున్నారని ఫిర్యాదు రావడంతో ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ మరియు మున్సిపల్ ఎస్ ఐ యాదగిరి, శివ రాం ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా ఆహార పదార్థాలలో పరిశుభ్రత సాధించలేదని పరిశుభ్రత పాటించడంలేదని బేకరీ యాజమాన్యం మ్యానుఫ్యాక్చరింగ్ చేసే విధానంలో ఐరన్ వస్తువులను శుభ్రపరచుకోవాలని వాటి ద్వారా ఫంగస్ సోకి ప్రజల ప్రాణాలకు హాని జరిగే ప్రమాదం ఉందని బేకరీలో ఏ వస్తువులైన మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్స్పిరి డేటు ఉండే విధంగా గమనించాలని వినియోదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం బేకరిని సీజ్ చేసి బేకరిలో సేకరించిన ఆహార పదార్థాలను పరిక్ష కోసం ల్యాబ్ కు పంపించామని, ఫలితాలు వచ్చిన తరువాతనే బేకరి తెరవాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ అన్నారు. పరిశుభ్రత పాటించని కారణంగా 10,000/- పెనాల్టి విధించారు. అంతేకాకుండా బేకరీ పనిచేసే వర్కర్స్ ఆరోగ్యవంతులై ఉండాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి మెడికల్ చెక్ అప్ చేసుకోవాలని వారికి సూచించారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్లు అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

పాల్వంచ అన్వేషనేత్రం:- సెప్టెంబర్ 30:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 26 పతకాలు సాధించి 111 పాయింట్లతో ఓరల్ ఛాంపియన్ షిప్ గెలుపొంది రాష్ట్ర ఛాంపియన్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిలిచింది, ఈ సందర్భంగా విజేతలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా కలిసి వారితో కొంచెంసేపు గడిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో మంచి భవిష్యత్ ఉందని ముఖ్యంగా అథ్లెటిక్స్ లో రాణించడం ద్వారా పోలీస్,ఆర్మీ, రైల్వే తదితర క్రీడాకోటలలో మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఇంతే కాకుండా చదువులో కూడా మెరుగుగా ఉండడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని, అథెటిక్స్ ద్వారా ఏకగ్రత, పట్టుదల,నిరంతర శ్రమ ద్వారా మంచి నైపుణ్యం గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ రాష్ట్ర ఛాంపియన్ లను ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువత చెడు అలవాట్లకు దూరంగా అథ్లెటిక్స్ వైపు రావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. మహేధర్ వివరిస్తూ జిల్లా అథ్లెట్లు గత నాలుగు సంవత్సరాలనుండి రాష్ట్ర అథ్లెటిక్స్ విజేతలు గా రాణిస్తున్నారు అని ముఖ్యశే గా చర్ల, కరకగూడెం, భద్రాచలం,గార్ల కు చెందిన



గిరిజన యువతలు అథ్లెటిక్స్ లో జాతీయ స్థాయి లో పతకలు గెలు పొందితున్నారు అని తెలుపగా, దానికి స్పందించిన ఎస్పీ చర్ల, దుమ్ముగూడెం లో పోలీస్ శాఖ అద్వర్యం లో 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ లను అందుబాటు లోకి తీసుకువచ్చమని, భవిషత్ లో జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లు అక్కడ నిర్వహించడం ద్వారా మంచి టాలెంట్ వున్నా క్రీడాకారులు వేలుగు లోకి వస్తారాని సూచించారు.ఈ కార్యక్రమం లో అథ్లెటిక్స్ కోచ్ లు పి నాగేందర్, జే గిరి ప్రసాద్,డి.మల్లికార్జున్ లను శాలువతో ఎస్పీ సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం..

దేవరకొండలో ఇండోర్ స్టేడియం

స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు..

70వ ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు దేవరన్ నాయక్ సహకారం

దేవరకొండ, సెప్టెంబర్ 30 (అన్వేషనేత్రం)

క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవరకొండలో నిర్వహిస్తున్న 70వ పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన పరిశీలించారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే కుమారుడు నేనావత్ దేవరన్ నాయక్ భోజన సౌకర్యం కల్పించడంతోపాటు విజేత జట్లకు బహుమతులు అందించేందుకు సహకరిస్తున్నారు.

ఆరు నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు: జిల్లాలోని దేవరకొండ, నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, మునుగోడు, మిర్యాలగూడ నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడుతూ ప్రతిభను చాటుతున్నారు. పోటీల నిర్వహణలో ఎలాంటి ప్రాంతీయ పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకోవాలని, ప్రతిభ కనబరిచిన జట్లనే విజేతలుగా ప్రకటించాలని నిర్వాహకులను ఎమ్మెల్యే కోరారు.

ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు: దేవరకొండ ప్రాంతంలో క్రీడలకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని క్రీడా శిక్షణ కేంద్రంతోపాటు అంతర్గత క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని బాలు నాయక్ తెలిపారు. కబడ్డీ, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడల్లో







యువతకు శిక్షణ, వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

రూ.9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్: దేవరకొండ ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా రూ.9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు అందించడమే లక్ష్యమన్నారు.

జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.2.50 కోట్లు: దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.2.50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు బాలు నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో ఈ పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్‌రెడ్డి ఇదే కళాశాలలో చదువుకున్నారని గుర్తుచేశారు. ఆయన విద్యార్థి దశతో అనుబంధం ఉన్న ఈ విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసి, ప్రస్తుత విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో పనులు చేపడుతున్నట్లు వివరించారు.

దేవరకొండలోనే వాహన రిజిస్ట్రేషన్ సేవలు: ప్రజలకు పరిపాలనా సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గతంలో వాహనాల నమోదు తదితర పనుల కోసం దేవరకొండ ప్రాంత ప్రజలు మిర్యాలగూడకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం దేవరకొండలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు.

క్రీడాకారులకు కుటుంబం అండ: క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు, యువతకు తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాలు నాయక్ అన్నారు. దేవరన్ నాయక్ ఇప్పటికే పలు క్రీడా కార్యక్రమాలకు సహకరిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, భవిష్యత్తులోనూ సహకారం కొనసాగిస్తారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించి, విజేతలకు బహుమతులు అందించేందుకు ముందుకొచ్చిన దేవరన్ నాయక్‌ను నిర్వాహకులు, క్రీడాకారులు అభినందించారు. కార్యక్రమంలో దేవరకొండ సబ్‌కలెక్టర్, ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మారుపాకుల సురేష్ గౌడ్, దొండేటి మల్లారెడ్డి, కొర్ర రాంసింగ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు విధిగా ఫార్మర్ ఐడి, క్రాప్ బుకింగ్ చేయించు కోవాలీ -- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల

పాల్వంచ అన్వేషనేత్రం:-



రైతులు విధిగా ఫార్మర్ ఐడి, క్రాప్ బుకింగ్ లు విధిగా చేయించుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల అన్నారు. బుధవారం పాల్వంచ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులకు డిజిటల్ అగ్రి కల్చర్ మిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే గుర్తింపు కార్డుకు విధిగా బుకింగ్ చేయించు కోవాలన్నారు. దీని వలన పి.ఎం. కిసాన్ నిధులు, రైతు భరోసా, పంట నష్టపరిహారం వంటి నగదు బదిలీలు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవు తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూ॥లు బోనస్ పొందాలంటే పంట సాగు వివరాలు (క్రాప్ బుకింగ్) నమోదు చేయించుకోవాలన్నారు . రైతులు సకాలంలో రుణాలు చెల్లించి 3 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చు అని అన్నారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణ రావు, సామా జనార్దన్ రెడ్డి, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధుసూధన్ రావు, సి.ఇ.ఒ. జి. లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్‌లో భారీ కొండచిలువ కలకలం

పాల్వంచ అన్వేషనేత్రం, సెప్టెంబర్ 30:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ గుట్ట సమీపంలో సుమారు 12 అడుగుల పొడవైన భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడంతో స్థానికంగా కలకలం రేగింది. కాలనీ సమీపంలో కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.



సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే కొత్తగూడెం స్నేక్ రెస్క్యూ టీమ్‌కు సమాచారం అందించారు. స్పందించిన రెస్క్యూ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా కొండచిలువను పట్టుకుంది. కొండచిలువను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. రెస్క్యూ అనంతరం కొండచిలువను అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలివేస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు. కొండచిలువను సురక్షితంగా పట్టుకోవడంతో శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో కొద్దిసేపు కాలనీ పరిసరాల్లో సందడి నెలకొంది.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :30 (అన్వేషనేత్రం):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఢిల్లీ అధిష్టానం సోనియా గాంధీ రాహుల్ గాంధీ కార్గే దృష్టికి తీసుకెళ్లి తమను నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు కి కృతజ్ఞతలు తెలిపిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గ్రాడ్యుయేషన్ ఓటర్ల నమోదు, ప్రచారంపై అభ్యర్థులకు సూచనలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆయన తోపాటు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి తదితరులు వారి వెంట ఉన్నారు.





ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





హనుమకొండ,అన్వేషనేత్రం సెప్టెంబర్ 30 :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇన్‌చార్జ్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, 60వ డివిజన్ అధ్యక్షులు నవీన్‌తో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా స్థానికంగా నెలకొన్న మౌలిక వసతులు, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను ప్రజలు డాక్టర్ రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో కలిసి సమస్యలను తెలుసుకున్నారు . ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు అందరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, శ్రీనివాస్, కమల్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి ఘన సన్మానం

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా నాకు దక్కిన గొప్ప గౌరవం





అన్వేషనేత్రం,చిట్యాల సెప్టెంబర్ 30:

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ ట్రాక్టర్ డ్రైవర్‌గా నేను అందిస్తున్న సేవలను గుర్తించి.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో నన్ను సన్మానించి అవార్డును ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉంది.నా పనికి తగిన గుర్తింపునిచ్చి,నన్ను ప్రోత్సహించిన మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లందరికీ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కి,నాతో పాటు నిరంతరం కష్టపడే నా తోటి శానిటేషన్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.చిట్యాల పట్టణాన్ని స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడంలో నా వంతు బాధ్యతను ఎల్లప్పుడూ నిజాయితీతో నిర్వహిస్తానని తెలియజేస్తున్నాను.

సోనూ సూద్ ను కలిసిన భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ అధ్యక్షులు డా. కురుమేటి నవీన్

హైదరాబాద్,అన్వేషనేత్రం :

భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ అధ్యక్షులు డా. కురుమేటి నవీన్ ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకులు శ్రీ సోనూ సూద్ ను ముంబైలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టబోయే రక్తదాన, సామాజిక సేవా కార్యక్రమాల గురించి సోనూ సూద్ తో పలు అంశాలపై చర్చించారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని రక్తదాతలు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రక్తదాన సేవలను మరింత విస్తృతం చేయడం గురించి వివరించారు.అలాగే భవిష్యత్తులో హైదరాబాద్‌లో నిర్వహించనున్న సమావేశానికి శ్రీ సోనూ సూద్ గారిని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రక్తదాతలను సమన్వయం చేసి, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా ఒక సమగ్ర సేవా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే అసోసియేషన్ లక్ష్యాలను ఆయనకు వివరించారు.భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై శ్రీ సోనూ సూద్ సానుకూలంగా స్పందించి, అభినందనలు తెలిపారు.



బహుజన రాజ్యాధికార సమరభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ





తిరుమలగిరి,అన్వేషనేత్రం :

తిరుమలగిరి మండల కేంద్రంలో బహుజన రాజ్యాధికారం సమరభేరి సభను విజయవంత చేయుటకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో...బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ ఆదేశానుసారం తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు పాల్గొని మాట్లాడడం జరిగింది.తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీల సొంత రాజ్యంకై ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా అని దేశ రాజకీయాలలో ప్రకంపన సృష్టించిన రాజకీయ శాస్త్రవేత్త బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యశ్రీ కాన్సీరామ్.ఎన్నడు గ్రామపంచాయతీ మెట్టెక్కని జాతులను ఎమ్మెల్యేలు ఎంపీలుగా మంత్రులుగా చేసిన ఘనత మాన్యవర్ కాన్సీరాం గారిది. దేశంలోనే భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా, బీసీల కోసం పుట్టిన ఏకైక పార్టీ, మండల కమిషన్ అమలు కరో కుర్చీ ఖాళీ కరో అని ఢిల్లీ నడిబొట్టున ఉద్యమం చేసి బీసీల రిజర్వేషన్లు సాధించిన మహనీయుడు కాన్సీరాం. దేశంలోనే బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారం అందించే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని తెలియజేస్తూ ఆయన నిజమైన వారసులుగా మహనీయుని మహా నిష్క్రమణ అక్టోబర్ 9 న బహుజన రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయుటకై ప్రతి ఒక్క బహుజనులు కదిలి రావాలని తెలియజేస్తు నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సామాజికవేత్త కొత్తగట్టు మల్లన్న, పత్తేపురం యాదగిరి,యాదగిరి, యాదయ్య,సోమన్న,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థులు





హైదరాబాద్ అన్వేషనేత్రం :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శాసన మండలి కాంగ్రెస్ అభ్యర్థులు సామ రామ్మోహన్ రెడ్డి,రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి..తమను అభ్యర్థులుగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సామ రామ్మోహన్ రెడ్డి,రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలకు అభినందనలు తెలుపుతూ..సీఎం రేవంత్ రెడ్డి పార్టీ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అందుబాటులో ఉంటూ పనిచేయాలని తెలిపారు.

నూతన కోర్టు మంజూరు చేయాలని సెక్రటరీకి వినతి పత్రం అందజేత ఎమ్మెల్యే మందుల సామేలు



హైదరాబాద్ అన్వేషనేత్రం సెప్టెంబర్ 30 :

తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు మండల కేంద్రంలో నూతన కోర్టు త్వరగా మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర లా సెక్రెటరీ పి.పాపి రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో సెక్రటేరియట్ లో కలిసి వినతి పత్రం అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఎల్ఆర్ఎస్ ను సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నిరంతరం కొనసాగించాలి.

తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :30(అన్వేషనేత్రం):

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ విధానాన్ని నిరంతరంగా కొనసాగించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఎల్ఆర్ఎస్ ను సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాత పద్ధతిలోనే ఎల్ఆర్ఎస్ ను నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎకరం రెండు ఎకరాల లోపు ఉన్న భూములకు నాలా కన్వర్షన్ మీదనే ఫ్లాట్లకు నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఎల్ ఆర్ ఎస్ కోసం 2020 సంవత్సరంలో పదివేల రూపాయలు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా పక్కాభవాల భవనాలు లేని చోట స్థలం నిధులు కేటాయించి అన్ని మౌలిక వసతులతో నూతన భవనాలు నిర్మించి అందుబాటులోకి తేవాలని అన్నారు. 22 ఏ నిషేధిత భూముల విషయంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకొని ఆ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు, జలగం సత్యం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నా శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్, రాష్ట్ర కార్యదర్శి కంభంపాటి అంజయ్యగౌడ్ గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, అయితే గాని మల్లయ్య గౌడ్, రాపర్తి జానయ్య, విన్ను, నరేష్, పట్టేటి కిరణ్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.



‘ఎస్ఐఆర్’పై అక్టోబర్ 1న వామపక్షాల నిరసన

ఎన్నికల సంఘం పారదర్శకత పాటించాలి..

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి:

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుమ్మల వీరారెడ్డి డిమాండ్

నల్లగొండ, సెప్టెంబర్ 30 (అన్వేషనేత్రం): ఓటు హక్కు పరిరక్షణలో ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేసి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని కోరారు. అక్టోబర్



1న నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో వామపక్ష, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. బుధవారం నల్లగొండలోని సీపీఐ జిల్లా కార్యాలయం మగ్దుమ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, దానిని అన్యాయంగా హరించరాదని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాల సవరణ చేపడుతూ అర్హులైన పౌరుల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్, కేరళలో ఓటర్ల పేర్ల తొలగింపుపై ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’లో వచ్చిన నివేదికలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇలాంటి పరిణామాలు ఎన్నికల సంఘం నిర్ణయ ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా వివిధ కారణాలతో భారీ సంఖ్యలో ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సుమారు రెండు లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణ చేపడుతున్నారని, తమకు అందిన సమాచారం మేరకు సుమారు 45 వేల మందికి నోటీసులు అందినట్లు పేర్కొన్నారు. మిగిలిన వారికి నోటీసులు అందకపోవడం, విచారణ సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌ను తక్షణమే నిలిపివేసి అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని, ఓటు హక్కు పరిరక్షణకు ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు హషం, పుచ్చాకాయల నర్సిరెడ్డి, నల్పరాజు సైదులు, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, టి.వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి కె.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు నల్లగొండ నుంచి 13 మంది

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు:

జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు మాచర్ల జగ్జీవన్


నల్లగొండ, సెప్టెంబర్ 30 (అన్వేషనేత్రం): నల్లగొండ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన 13 మంది క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నల్లగొండలో బుధవారం నిర్వహించిన జాతీయ అంతర్‌జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో సుమారు 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను ప్రాంతీయ కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, జిల్లా యువజన, క్రీడల అధికారి అక్బర్ అలీ ప్రారంభించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సంగారెడ్డి జిల్లాలో నవంబర్ 13, 14, 15 తేదీల్లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు పతకాలు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అల్లి సుభాష్ యాదవ్, అక్బర్ అలీ మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలపై యువత దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు మాచర్ల జగ్జీవన్, ప్రధాన కార్యదర్శి శంభులింగం, కోశాధికారి పవన్ కుమార్, గౌరవ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





RNI.No. TELTEL/2010/32434
ఆవేశపత్రిక
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





సిరీస్‌పై టీమిండియా కన్ను..

వెసిండీస్‌తో బుధవారం జరిగే రెండో వన్డేకు టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి తొలి వన్డేలో శతకాలతో చెలరేగి పోయిన సంగతి తెలిసిందే. దీంతో మొదటి వన్డేలో భారత్ అలవోక విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మరింత దూకుడును ప్రదర్శించాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా ఉన్న భారత్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లకు జట్టులో కొదవలేదు. గిల్, కోహ్లిలు మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. తొలి వన్డేలో తక్కువ స్కోరుకే వెనుదిరిగిన రోహిత్ ఈసారి భారీ ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. అతను మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాలనే పట్టుదలతో ఉన్నాడు. రోహిత్ కూడా చెలరేగితే భారత్‌కు ఎదురే ఉండదు.



లవ్లీనాకు పతకం ఖాయం

ఆసియా క్రీడలు -2026లో భారత స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ అదరగొట్టింది. మహిళల 75 కేజీల విభాగం క్వార్టర్‌ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన సియోంగ్ సుయియోన్‌ను 5-0 తేడాతో ఓడించి సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో లవ్లీనా భారత్‌కు మరో పతకాన్ని ఖాయం చేసింది. బాక్సింగ్‌లో సెమీఫైనల్‌కు చేరిన క్రీడాకారులకు కనీసం కాంస్య పతకం లభిస్తుంది. ఈ పోరులో లవ్లీనా ఆరంభం నుంచే వ్యూహాత్మకంగా ఎత్తు, రీచ్, జాబ్-క్రాస్ కాంబినేషన్స్, కౌంటర్ పంచ్‌లను సమర్థంగా ఉపయోగిస్తూ ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించింది.




అదరగొట్టిన భారత మహిళలు.. రిలేలో భారత్‌కు స్వర్ణం

ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం లభించింది. మంగళవారం జరిగిన మహిళల రిలేలో భారత బృందం పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల 4ఇ400 రిలేలో భారత్‌కు పసిడి పతకం దక్కింది. కిరణ్ పహల్, పూవమ్మ, ప్రాచి, విత్య రామరాజ్‌లతో కూడిన భారత జట్టు అసాధారణ ప్రదర్శనతో తొలి స్థానంలో నిలిచి స్వర్ణం దక్కించుకుంది. ఆరంభం నుంచే అత్యంత నిలకడైన ఆటను కనబరిచిన భారత అథ్లెట్లు ప్రత్యర్థి ఆటగాళ్ల నుంచి ఎదురైన పోటీని తట్టుకుంటూ మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ూశ్రీంశీ =ఘఎ - గుంటూరులో కారులో ఒక్కసారిగా మంటలు.. దయాలసిస్ చేయించుకుని వస్తున్న వ్యక్తి మృతి ూఎజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు ఇ-పేపర్ యాక్సెస్ వార్తాపత్రిక యాక్సెస్ అద్భుత ప్రదర్శనతో అలరించిన భారత మహిళా జట్టు 3:29.69 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరి పసిడిని కైవసం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో భారత జట్టుకు కాంస్యం లభించింది. ధరంవీర్ చౌదరి, విశాల్, మను, జయకుమార్‌లతో కూడిన భారత బృందం మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. మరోవైపు జావెలిన్ త్రోలో స్టార్ ఆటగాడు యశ్వీర్ సింగ్ రజతంతో మెరిశాడు. రోహిత్ యాదవ్‌కు కాంస్యం లభించింది. ఇక గుల్వీర్ సింగ్ ఈ క్రీడల్లో మూడో పతకాన్ని సాధించాడు. పురుషుల 5000 మీటర్ల విభాగంలో గుల్వీర్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. దీంతో అతనికి కాంస్యం దక్కింది. జపాన్ ఆసియా క్రీడల్లో గుల్వీర్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం.

RNI.No. TELTEL/2010/32434
ఆవేశపత్రిక
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



'ఆ' మూవీలో నటించడం లక్కీగా
ఫీలవుతున్నా : హీరోయిన్ దష్మిక

కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్మిక.కె హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 2న చిత్రం థ్రియేటికల్ విడుదలకు సిద్దమైంది. ఈ సందర్భంగా సోమవారం కథానాయిక దష్మిక.కె. పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

మీ నేపథ్యం? నా పేరు దష్మిక.కె .నా స్వస్థలం వైజాగ్. ఇది నా తొలిసినిమా.. సినిమా హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వాలనే ప్రయత్నంలో ఉన్న టైమ్‌లో ఈ సినిమా అవకాశం వచ్చింది. తత్వం.. అడిషన్స చేసి సెలక్ట్ చేశారు. గతంలో నేను హీరో విజయ్ దేవరకొండతో కలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించాను. తత్వంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడం ఎలా అనిపిస్తుంది? ఫస్ట్ ప్రాజెక్ట్‌లోనే ఓ హీరోయిన్‌కు నటనకు స్కోప్ ఉన్న పాత్ర దొరకడం లక్కీగా ఫీలవుతున్నాను. నాకు ఈ మూవీలో కథ వినగానే ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషన్ ఉన్న పాత్ర ఇది. ట్రైలర్ చూస్తే మీ పాత్రలో నెగెటివ్ షేడ్స్ కనిపిస్తున్నాయి? నా పాత్రలో గ్రే షేడ్స్ ఉంటుంది. బట్ అందరికి నచ్చే పాత్ర అది. ఇంతకు మించి ఇప్పుడు రివీల్ చేయకూడదు. తత్వం చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?





'రామాయణ'లో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్.

రణ్‌బీర్ కపూర్ పుట్టినరోజు సందర్భంగా 'రామాయణ' మేకర్స్ స్పెషల్ బిహైండ్ ది సీన్స్ (ఖూ) గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ కనిపించడంతో పాటు.. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక పాత్ర కోసం ఆయన చేసిన ప్రిపరేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను చూపించారు. ఈ ఖూ వీడియోలో దర్శకుడు నితేశ్ తివారీ మాట్లాడుతూ.. 'రామాయణం'లాంటి సినిమాకు సరైన నటుడిని ఎంపిక చేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ ఇతిహాసంతో కోట్లాది మంది ప్రజలకు ఉన్న విశ్వాసం, భావోద్వేగ అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీరాముడి పాత్రకు సరైన నటుడిని ఎంపిక చేయాల్సి వచ్చిందని తెలిపారు. శ్రీరాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ కూడా ఈ పాత్ర గురించి తన అనుభవాలను పంచుకున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434